సంక్రాంతి సఖ్యం

నిత్యానంద్

దేవతార్చన చేస్తున్న పేరయ్యకు వళ్లు మండిపోయింది. ఇక్కడ నైవేద్యాని కేదీ పడీదుకదా అని ముఖం చిట్లించుకుని 'ఏమేవ్! ఇలారా' అని భార్య కామాక్షిని పిలిచేడు.

'లేడికి లేచిందే ప్రయాణం' ప్రతీదానికీ వేపుకతినడమే' అని గొణుక్కుంటూ 'ఏమిటండీ కావాలి?' అని ప్రశ్నించింది కామాక్షి.

'పాలు పంచదార యిలాగ తగలెయ్ నైవేద్యానికి' అన్నాడు పేరయ్యకోపంగా.

"పాలు ఎక్కడివి? కాఫీకే లేవు రామిగాడి గేదె తన్నేసిందట"

"అయితే పంచదారే పడేయ్. యేం చేస్తాం?"

కామాక్షి పంచదార తేడానికి వెళ్ళింది. పేరయ్య 'ఓం నమశ్శివాయ' అంటూ జపం చేస్తున్నాడు. కామాక్షి పంచదారయిచ్చి 'అలాగ ఏ రైతుదగ్గరకైనా వెళ్ళి కూరలు తెండి. పండుగనాటికి కూరలు ఉండాలి' అంది.

'అలాగే లే!' అని సమాధానమిచ్చి మళ్లీ 'ఓం నమశ్శివాయ' అని అందుకున్నాడు పేరయ్య.

కామాక్షి నడవలోకి వెళ్ళి, తిరిగివచ్చింది "ఏమండీ పనసకాయ కొట్టించాలి. బత్తుడికి కబురంపండి" అంది.

'అబ్బబ్బ! మాట తోచనివ్వదు. నేను రామా కృష్ణా అనుకునేటప్పుడే యివ్వన్నీ గేపకంవస్తాయి నీకు' అని కోపగించుకుంటూ లేచి వీధిలోకివచ్చి కూర్చున్నాడు పేరయ్య.

'దండాలు బాబూ దండాలు' అంటూ వచ్చేడు రామునాయుడు.

'రామన్నా! పనసకాయ చెక్కడానికి వీరేసుని పిలవాలి'

"ఎవురైనావస్తే పంపుదాం లెండి" అన్నాడు రామన్న.

ఇంతలో ఆ త్రోవంట "చెలియా కనరావా, నిరాశబూనిపో.. యెదవా" అని పాడుతూ గేదెల్ని తోలుకపోతున్న వెంకడిని పిలిచి, 'వీరేసుని పేరయ్యగారు పిలుస్తున్నారని చెప్పు' అని పురమాయించేడు రామన్న.

'గేదెలు చేలోకి పడతాయి' అన్నాడు వెంకడు.

'నేను చూస్తాను. నువ్వెళ్లి వీరేసుని పిలుచుకునిరా' అని వాడిని పంపించేడు రామన్న.

పావుగంటయినా వెంకడు తిరిగిరాలేదు. రామన్నకు చిరాకేసింది. యీగుంటయెదవ అల్లీలాడుకుంటున్నాడుగాల. నాకీ గేదెల్ని అప్పజెప్పేడు?' అని రామన్న నిట్టూరుస్తుంటే వెంకడు తిరిగొచ్చి, 'వత్తాడటండీ' అనుకుంటూ గేదెల్ని అటకాయిస్తూ 'డడడా, డడడా' అని పాడుకుంటూ వెళ్ళిపోయేడు.

'రామన్నా! చూసేవా? సినీమాలు యీ గుంటల్ని ఎలాగ పాడుచేస్తున్నాయో'అన్న పేరయ్య మాటలకి 'చిత్తం' అని వెనకపాట పాడేడు రామన్న.

'ఈ వీరేసు కెంతపొగరురా! పనసకాయ కొట్టడానికి తర్వాత వస్తాడట' కాలం మారింది' అన్నాడు పేరయ్య.

'దానిమాటకేంగాని, బాబూ! బట్టి కాలవ మీదికెళ్లి లేదా? అక్కడ యీ పాటికి మీ రైతు లక్ష్మయ్యకే, చినరాముడికీ రామరావణయుద్ధం అవుతుంటాది' అన్నాడు రామన్న.

ఆఁ.. ఆఁ. నీటిగురించే? ఎందుకు ఆ దెబ్బలాట? నాకు తెలియదే! అయితే అలాగ వెళ్లివస్తానుండు' అని ఆత్రుతగా ఒళ్ళగోచీ సవరించుకుంటూ బయలుదేరేడు పేరయ్య.

* * *

లక్ష్మయ్య పేరయ్యగారి రైతు. రాముడు స్వంతసాగు చేసుకుంటున్నాడు. రెండు భూములూ ఒకదానిప్రక్క ఒకటిఉన్నాయి. నీటి కాలువ ప్రక్కనే ఉంది. ఆరోజునీటి వంతు వాళ్ళిద్దరిదీని. ముందు నేనంటే, నేను అనివాదంమకున్నారు లక్ష్మయ్య తెల్లవారకుండా నే వచ్చి తనమడిలోకి నీరు వదిలేడు. ఇంతలో రాముడువచ్చి, మట్టిపెల్లతీసి కాలవకడ్డంగా పెట్ట 'అపసాం' మార్చి తనమడిలోకి పెట్టేడు నీరు.

"ఓరీ రాముడా? నామడి కెట్టుకుంటే నీ రాపుతావేంరా?" అని కేకేసేడు లక్ష్మయ్య.

"ముందు నామడికి నీరెట్టుకుంటాను? నువ్వంత మొగాడివా" అని జవాబిచ్చేడు రాముడు.

"ఓరి నాయనా! కలకిటేరులాగ మాటాడుతున్నావోయ్" అన్నాడు లక్ష్మయ్య వేళాకోళంగా!

మాటకి మాటా పెరిగి నువ్వెంతంటే నువ్వెంతన్నదాకా వచ్చింది. "నామడిబాగా ఎండిపోయింది. దానికి ముందునీరుకావాలా? నీమడికా?" అంటూ దగ్గరకొచ్చి "మాబుగతనే తీసుకొత్తానుండు" అన్నాడులక్ష్మయ్య.

"నీబుగతొవస్తే ఎవడికి భయం? రమ్మను ఏటిచేస్తాడో?" నిర్లక్ష్యంగా జవాబిచ్చేడు రాముడు.

అమాటతో లక్ష్మయ్యకి కోపంవచ్చింది. "మునిసీబువన్నాడనిరగఇబడుతున్నావు. మునిసీబు ఏలుముద్రబాపతు. అన్నీమాబుగతే రాయాలి!" భయపెట్టేడు లక్ష్మయ్య.

"ఆ! యెల్లు యెల్లు" నిర్లక్ష్యంగా అన్నాడు రాముడు.

"ఉండు. మీ మునిసీబు సంగతేదో కనుక్కొమంటాను. ఒక్క నెక్కకూడా మాబుగతరాయకపోతే, తెలుత్తుంది మీ మునిసీబు సంగతి అలాగైతే ఎల్లుండికల్లా నాగలొట్టుకుని భూమిదున్నకా మీ మునిసీబు" అంతా వాళ్ళ బుగత చేతిలోనే ఉన్నట్టు మాటాడేడు లక్ష్మయ్య.

రామయ్యకి కోపం ఎక్కువైపోయింది. "మీ బుగత లేకపోతే మరి బతకలేరా? రమ్మను మీ బుగతని మునిసీబెందుకు నేనే సూత్తాను" అన్నాడు కోపంగా.

బుగత పేరెత్తగానే లక్ష్మయ్యకి కోపం రెట్టింపయింది. "ఏంచేత్తావురా మాబుగతని" అన్నాడు.

రామయ్య కందగడ్డలా ముఖంచేసుకుని, "ఏంచేత్తానా? ఆ పిల కొట్టుకుని, గంటి పిలకల్ని దుల్లిగొట్టినట్టు దుల్లిగొట్టేత్తాను! రమ్మను" సవాలు చేసేడు.

లక్ష్మయ్యకి, తన బుగతను అనడంతో వళ్లుమండిపోయింది. "అయితే మేమేనాదచేతగానివాళ్లం? మీ మునిసీబుని ఎత్తికుగొట్టి 'కోడిపెట్ట నులిపినట్టు నులిపి పారీనా?" అన్నాడు మీసం మెలిపేస్తూ.

రామయ్య కోపంతోకూడిన వెటకారంతో "ఏడిసినావ్ లే! మీ బుగతని దుమ్మెలి తిసి పోగెయ్యనా?" అన్నాడు.

"మీ మునిసీబుని కాళ్లు రెండూ పట్టుకుని గిరగిర తిప్పి కరణంగారి మోటబావిలో కేసిరనా?" అన్నాడు లక్ష్మయ్య.

మీసాలు మెలివెయ్యడం తొడచరుపుల దాకావచ్చింది. యింతలోకి పేరయ్య పరుగెత్తుకుంటూ వచ్చేడు.

ఈ దెబ్బలాట యిలాగ సాగుతున్నంతలోనే రాముడి మడి సగం కలిసిపోయింది.

పేరయ్యగారికి వీళ్ల దెబ్బలాటలో ఆఖరి మాటలు వినిపించేయి.

"ఒరేయ్! మీ రిద్దరూ దెబ్బలాడుకుని నాకూ మునసబుకే కయ్యం పెట్టకండి" పేరయ్య వా రిద్దర్నీ చూసి అన్నాడు.

"చూడండి! నీరు యియ్యడు" అని ఫిర్యాదు చేసేడు లక్ష్మయ్య.

"వాడిదప్పుడే సగం కల్సిపోయింది కదట్రా! యింకో గంటలో పూర్తిగా కల్సిపోతుంది. సాయంత్రంవరకూ నువ్వేతీసుకో నీను. దానికి దెబ్బలాట యెందుకు?" అని రాజీపర్చి, "రేపటికి కూరలు కావాలి. వంగ పింజలు పట్టుకెళ్లు" అని లక్ష్మయ్యను పురమాయించేడు పేరయ్య.

యిలాంటి తెలివితక్కువవల్ల పెద్దాళ్లకు తగవులొస్తాయి అనుకుంటూ తోటలోకి వెళ్లేడు పేరయ్య.

*　　　*　　　*

పట్నంపోయే రాచబాటకి అరమైలు దూరంలోఉంది ఆ ఊరు. ఆ స్థలంలో రెండు డబ్బా కాఫీదుకాణా లున్నాయి. ఊరిలోని పిన్నాపెద్దా సాయంత్రం పనులు ముగించుకుని అక్కడికివచ్చి టీ త్రాగి, పిచ్చాపాటి వేసుక్కూచుంటారు. బస్సుల ట్రాఫిక్ ఉండడాన్ని వాళ్ల బేరాలు బాగానే ఉంటాయి

పేరయ్య తోటను చూసి, ఆ దుకాణాల దగ్గరికొచ్చేడు. అప్పుడే బస్సువచ్చి ఆగింది. కాఫీదుకాణం యజమాని అప్పలస్వామి బస్సుదగ్గరికొచ్చి, 'వేడి వేడి కాఫీ, టీ' అని అరుస్తున్నాడు రెండవ దుకాణంవాడు కూడా వచ్చి "కాఫీ కావాలా బాబూ! తాగిచూసినాక డబ్బివ్వండి! టీ అణా! బలే సౌకబేరమూ" అని హుషారుగా కేకవేస్తూ ప్రతీవాళ్ళనీ అడుగుతున్నాడు అంత బేరం తనకే రావాలన్నట్టు. అప్పలస్వామిమాత్రం తక్కువ తిన్నాడా?

"పకోడా! బూంధీ! వేడియిడ్లీ! చూస్తే లాభంలేదు. తింటే తెలుస్తుంది. పట్నమెల్లినా యిలాటివి దొరకవు" అని గట్టిగా కేకవేస్తూ, వారంరోజులనాటి పకోడీ, బూంధీ, ఐస్ ముక్కలాగఉన్న యిడ్లీ చూపి

బస్సులోనుంచి 'టీ పట్టుకరా' అన్న మాట వినిపించగానే యిద్దరూ రెండు గ్లాసులతో డబ్బా టీ పట్టుకుని వెళ్లేరు. నన్ను తెమ్మన్నారంటే, నన్ను తెమ్మన్నారని వాళ్లిద్దరూ దెబ్బలాడుకుంటుంటే బస్సు లాగించీసేడు డ్రయివరు. యిద్దరూ ఒకరి ముఖాలొకరు చూసుకుని వెళ్లిపోయేరు.

ఆ బస్సులోనుంచి పేరయ్యగారి అల్లుడూ కూతురూ దిగేరు. వాళ్లని పలకరించి, సామాను యింటికి పంపించి, కుశల ప్రశ్నలతో యింటికి తీసుకొచ్చేరు.

భోజనాలైనతర్వాత పేరయ్యగారు వీధిలో యీజీచైరులో కూర్చుని చుట్టకాల్చుకుంటుంటే, మునసబు చంద్రినాయుడువచ్చి 'దండాలు బాబూ' అంటూ అరుగుమీద కూర్చున్నాడు. కొన్ని మాటలాడుకున్నారు.

"చూసేవా నాయుడూ! వీరేశుకెంత పొగరో పవసకాయకొట్టడానికి రమ్మంటే రాలేదు" అన్నాడు.

"మీరు రమ్మంటే నే రానన్నాడా? ఏం గోరోజనం? రేపు మేము పిలిపిస్తే పలుకుతాడా? తీసిపెట్టి నెయ్యలేపొయేరా? ఆడిబాబుతో చెప్పకునేలాగ" అన్నాడు మునసబు.

ఇంతలో వచ్చేడు వీరేశు. పేరయ్య కోపంగా ఇప్పుడా తీరుబాటయింది! కళ్ళు నెత్తికెక్కేయా? అన్నాడు.

"తీరి కుండొద్దటండీ? ఆలస్యమైనందుకే కళ్లు నెత్తికెక్కేయి అంటారా?" అన్నాడు వీరేసు కోపంగా.

పేరయ్య పళ్లు కొరుకుతూ 'కోపంకూడానట్రా?' అంటూ లేచివెళ్ళి ఈ చెంపా ఆ చెంపా వాయించేడు.

వీరేసు చిన్నముఖం చేసుకుని వెళ్ళిపోయేడు.

అక్కడే ఉన్న మున్సబు "మంచి పని చేసేరు. వాళ్ళకలాగ చేస్తేనేగాని బుద్ధి రాదు" అని వెనక తాళంవేసేడు.

పేరయ్య కోపం కొంతతగ్గగానే "బాబూ మన ఊరు తీర్థం గదా ముక్కనుము నాడు. మరి ఏర్పాట్లు చెయ్యాలా?" అడిగేడు మునసబు.

"ఈయేడు ఘనంగా సెయ్యాలి. వీలైనన్ని, భజనలు, దాశరికాలు, బొమ్మలాటలు హరికథలు కూడా ఏర్పాటు చెయ్యాలి." అన్నాడు పేరయ్య.

"చిత్తం నేను సెలవు తీసుకుంటాను" అని మునసబు లేచి వెళ్లిపోయేడు.

*　　　*　　　*

వీరేసు నాగలికి పన్నువెయ్యడానికి ఇనప ఊచ కొలిమిలో పెట్టి ఊదిసాగగొడుతున్నాడు

'ఏతం మీట' విరిగి పోయింది, వెయ్యాలి అంటూ చంద్రినాయుడు అక్కడికి వచ్చేడు

★ సంక్రాంతి సఖ్యం ★

'దానికేంగాని, నాయుడు మాఁవా! ఆయేల పేరయ్యగారు కొడుతుంటే, నువ్వు దగ్గిరుండే ఊరుకున్నావుగదా బాగుందా! ఇంతకీ నాతప్పేటి? కొంచెం ఆలస్యమైంద నేనా! దొడ్లోకి అచ్చయ్యదొని సెక్కమంతే చెక్కుతున్నాను కానొక్కకర్రోడు వచ్చి, నాగలిరిగిపోయింది వస్తావా సస్తావా అని కూకున్నాడు. ఎంపాడప్పన్న, బండి దెబ్బతింది రమ్మన్నాడు. ఎక్కడికెల్లేది? ఎన్ని సేతులున్నాయి? చెప్పు. అని నిలదీసేడు మునసబుని.

"నువ్వు సేతగాక ఊరుకుంటే నేనేం సేత్తాను? ఒకటికొడితే నాలుగు తిరిగి యెయ్యసేవా? సేతగాక ఊరుకుని ఇప్పుడు నన్నంతావు? ఇప్పుడైనా బాధలేదు. వెంటనే కేసు పడీ! తర్వాత సూద్దాం నడు" అని ప్రోత్సాహమిచ్చి పురి ఎక్కించేడు.

"అమ్మో కేసే! కోర్టు కొలపడానికి డబ్బేదీ" అంటూ గుండె పట్టుకున్నాడు వీరేసు

"నీకా డబ్బూసు ఎందుకు? నేనున్నాను గదా! లేకపోయినా మనోళ్లంతా సర్దుబాటు చేస్తారులే! నమ్మకం చెప్పేడు మునసబు. ఇంతలో కర్ర భుజం మీదేసుకుని రామన్న అక్కడికొచ్చేడు. 'ఏటి నాయుడుమాఁవా ఇక్కడున్నావ' పలకరించేడు మునసబు రామన్న.

"ఏంలేదు. వీతం మీట యేయిద్దామని వచ్చేను. పంతులుమీద కేసు పడీమంటే డబ్బులేదని బెగులుతాడేం వీరేసు" సలహా చెప్పమన్నట్టు చూసేడు మునసబు.

"అదేమయ్యా, నువ్వు గెలుచుకుంటే నీ ఖర్చులు పంతులు ఇచ్చుకోడా? అందాకా అప్పోసప్పో సెయ్యాలి. అంత అవుసరమైతే మే మూరుకుంటామా?" అని ధైర్యం చెప్పి "ఏం నాయుడు మామా?" అంటూ గర్వముగా చూసేడు మునసబు వేపు. అలాగేనని తూపేడు వీరేసు.

లక్ష్మయ్యతో తగవయిన నాడే రామన్న మునసబు దగ్గిరకెళ్ళి పేరయ్య రైతుచేత మున

అనాసిన్

నొప్పిని జయించుటకు

నాలుగు మందుల కూడిక

1. క్వైనైన్ సల్ఫేట్ 2. ఫినాసిటెన్
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'— గొప్ప బాధానివారిణి —వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి నరములముఖ్యస్థానము లందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి రూఢిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తిని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణి. ఎందుకనగా, ప్రతివారున్నూ 'అనాసిన్'ను కొనగలరు.

ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

V 102

సబుని తిట్టించేడనీ, అతను లెక్కలు రాయక పోతే నవ్వేందుకూ పనికిరావనిపించేడనీ, ఉన్నవీ లేనివీ పోగుచేసి పురెక్కించేడు. మునసబు అప్పటినుంచి శాస్త్రిమీద పగతీర్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. అదును దొరకగానే వీరేశుకి పురెక్కించి శాసెటూ చెందని వ్యక్తిలా వ్యవహరిస్తున్నాడు.

భోగి రేపనగా పేరయ్యకి సమనొచ్చింది కోర్టుకి హాజరుకావాలని. పండుగబట్టలు కొనడానికి ఎలాగా వెళ్లాలి. ఇదీ కలిసిందని అనుకుని బయలుదేరేడు.

పనులన్నీ చూసుకుని యింటికి వచ్చేడు.

వీరేశుకి సరిగ్గా ఆ రోజుకే చేతిలో డబ్బు అయిపోయింది. ఎక్కడా పుట్టిందికాదు. అడుగులోనే పిడుగేమిటో అనుకుంటూ, విధిలేక బాడిద పట్టుకెళ్లి తాకట్టుంచి తెచ్చేడు డబ్బు. మునసబుని తీసుకుని వెళ్లేడు. మునసబుకి తెలిసిన ఒక లాయర్ని కుదుర్చుకుని తిరిగివచ్చేడు యింటికి.

ఆరోజు భోగి. తెల్లవారేసరికే పేరయ్యగారింట్లో అందరూ నలుగులు పెట్టుకుని స్నానాలుచేసి కాఫీలు సేవించి క్రొత్తబట్టలు వేసుకుని తయారయేరు.

ఊళ్ళో కొందరు తగు మనుషులు వచ్చి పేరయ్యగారి అరుగుమీద పేకాట వేశారు. పేరయ్యఅతనిఅల్లుడూకూ డాకూర్చున్నారు.

ఇంతలో 'దాశరికం' వాళ్లు వచ్చేరు. కోలలో నూనె నిండుగాపోసి ముట్టించి, దాసుడు పాటపాడుతున్నాడు. మిగిలిన వాళ్లు వెనక "హరి హరి న్నారాయణా ఆదినారాయణా! కరుణించి మమ్మేలు కమల లోచనుడా"అని వంతపాట పాడుతున్నారు. దాసుడు శివమెత్తినట్లు కోలలు తిప్పి పాడుతుంటే నిజంగా వాడికి దేవతో దెయ్యమో పూని ఉంటుందని ఆశ్చర్యంగా చూస్తున్నాడు పేరయ్యగారి అల్లుడు.

పేరయ్యగారు వాళ్లను పంపించీసేరు. వాళ్లు వెళ్లేసరికి 'చెక్కభజన' వాళ్లు వచ్చేరు.

సినీమాలో చేస్నలాగ వాళ్లంతా గుండ్రంగా నిలువబడి, ముందుకీ వెనక్కీ అడుగు వేస్తూ"

"అడవిలో సీతమ్మ... హా! రామాయను చును అన్నము నిదుర లే—కున్నాది పది నెలలూ!" అని రామాయణంలో భాగం గానం చేస్తున్నారు.

ఆ దాశరికంకంటే యిద్దో కొంతనయం! వినడానికి యింపుగా ఉంది అన్నాడు పేరయ్యగారి అల్లుడు.

ఇంతలో కొమ్మదాసరి, వీణమీటుతూ, శిష్యుడికి జోలెనిచ్చి 'తందానతాన' పదం పాడుతూ వచ్చేడు. ఇది రమారమి బుర్రకథ అలా ఉంటుంది. ఏమైనా యివన్నీ సినీమాలకి దిగువే!" అన్నాడు పేరయ్య.

అంతలోనే పేరయ్యగారి గొడ్లకాపరి "అమ్మో ప్రేమా! ప్రేమా! అమ్మో ప్రేమా!" అని పాడుకుంటూ పోతున్నాడు.

"మాడవోయ్! పదేళ్ల వయసు నుంచీ ప్రేమ యిలాగ మొలకలెత్తుతుంటే, సినీమాల ప్రభావం తెలుస్తున్నాదా?" అన్నారు పేరయ్యగారు అల్లుడితో.

అంతవరకూ ఆపేకాట చూస్తూకూర్చున్న పైడితల్లి లేచి పేరయ్యగారి మాటల్ని బలపరుస్తూ "నిజమే బాబూ! సినీమాలు సూసిందగ్గిర్నుంచీ పనిపాట్లు మానీసేరు. సినీమాల్లో "ఏక్టేర్లు" (Actors) అయిపోతారట ఒక్కొక్కడూను. ఏం కాలం!" అనుకుంటూ యింటికి పాయేడు.

ఆమర్నాడు సాయంత్రం వరకూ భజనలు దాశరికాలూ, దాసర్లు, బిచ్చగాళ్లు లెక్కలేకుండా వస్తునే ఉన్నారు. కనుము పండుగనాడు బళ్లపండుగ కాబట్టి బళ్లన్నీ కడిగి పసుపు కుంకుమతో బొట్టుపెట్టి ఆవుల్ని ఎడ్లని శుభ్రంగా నీటిలో కడిగి, ముఖాన్ని పసుపు కుంకుమలు రాసి పూజ చేసేరు.

మర్నాడు అత్తూరిలో తీర్థం. రకరకాల దుకాణాలూ తినుబండారాలు వస్తాయి. వీటిన్నింటినీ తగిన విధంగా ఏర్పరచడానికి పేరయ్య మున్సబు మొదలైన వాళ్ళంతా వెళ్లేరు. తినుబండారాల దుకాణాలన్నీ వరుసగా ఒకలైనులో వేయించేరు. కిళ్లీ దుకాణాలు, సోడా దుకాణాలూ, మరొక వరుసలో వేసేరు. దాశరికాలూ, భజనలు యింకొక మూల ఏర్పరిచేరు.

బారెడు పొద్దు ఎక్కేసరికి అన్నింతలూ అక్కడే ఉన్నాయి. భజనలు ఒకమూలని ఏర్పాటుచేసేరు.

రంగులరాట్నాలు ఇంకొకప్రక్క వేసేరు. కోడిపందేలు, గొర్రెల పందేలూ ఒకప్రక్క వేశారు. మధ్యలో తినుబడి పదార్థాలూ, బొమ్మలూ అన్నీ ఉన్నాయి. ఇసకవేస్తే రాలకుండా ఉన్నారు మనుష్యులు.

ఆ మధ్యను నిలబడితే చెవులు గింగురులెత్తుతాయన్నట్టుంది గోల. భజనలు కొందరు చూస్తున్నారు. కోడిపందేలు కొందరు, రంగులరాట్నాల దగ్గర కొందరూ యిలాగ ఎవరికి తోచిన దగ్గర వారు ఉన్నారు.

(తరువాయి-వచ్చే సంచిక చూడండి)

దీని భావమేమి

టి. నిర్మల

సినిమధ్య ఒక సీసపద్యం విన్నాను. పద్యం బాగున్నదని బట్టీపట్టాను. కాని దానిభావం తెలియలేదు. ఎంతమందినో అడిగాను. కాని ఎవరూ చెప్పలేకపోయినారు. ఆ పద్యం యిది:

సీ॥ నన నన వనములో నేనున్న కోనలో
మంగళగిరిమీద మర్రిచెట్టు.

చెట్టుకు కొమ్మలు చేరిన పదివేలు
కొమ్మ కొమ్మకు వెయ్యి కోతులుండు.

నవతరంబైనట్టి నడికొమ్మ మీదను
నక్క ఒకటున్నది చుక్కవలెను.

చుక్కకు తూర్పున సూర్యచంద్రాదులు తేజరిల్లు—

దీని కర్థంబు చెప్పెడి మానవులకు
నెలలు పన్నెండు దినములు గడువిత్తు,
చెప్పగలిగిన భావజ్ఞ చక్రవర్తి
చెప్పలేకున్న నగుదునే చిన్ననగవు—

దీనిభావం తెలిసినవారెవరైనా 'ఆంధ్రపత్రిక' (వారపత్రిక) ద్వారా తెలియజేయ ప్రార్థితులు.

★ సంక్రాంతి సఖ్యం ★

(27-వ పేజీ తరువాయి)

లాటరీ బల్లలదగ్గరా, కోడిపందేల దగ్గరా ఒకటి రెండు ఏళ్ళు ఇళ్ళు లు తచ్చాడుతున్నాయి. అయినా యెవరూ భయపడకుండా యెవరిపనులు వాళ్లు చూసుకుంటున్నారు. పేరయ్యగారి ఆడవాళ్లు ఇళ్లి దూరంగా మామిడిచెట్లక్రింద కూర్చుని చూసి వెళ్లిపోయేరు.

సెలవులేదు వెళ్లిపోతామని చెప్పి అల్లుడూ కూతురూ వెళ్లిపోయేరు. యిల్లు సందడితగ్గి బావురు మంటోంది. అల్లుడు కూతుర్లతో లివడం అలవాటయిన పేరయ్య కా రోజు అన్నం సహించలేదు.

పేరయ్య వీధిలో కొచ్చేసరికి మునసబు వచ్చేడు.

"నాయుడూ! చూసేవా! వీరేసు నేను కొట్టేనని కేసు పెట్టేడు" అని తెలియజేసేడు పేరయ్య.

"అలాగా!" అని తెలియనట్టు ఆశ్చర్యం ప్రకటిస్తూ, 'భూమిపుత్రా యిల్లూ వాకిలీ' అమ్ముకునే యోగం ఉంటే మనమేం చేస్తాం? చెపితేమాత్రం యింటాడా? వస్తానుబాబూ! గరువులో కెల్లాలి." అని సెలవు తీసుకుని వెళ్లిపోయేడు మునసబు.

* * *

కాలం మైలుబండిలాగ పరుగెత్తుతున్నాది. కాలగర్భంలో 11 నెలలు కలిసిపోయేయి. అంతవరకూ కేసు వాయిదాలతోనే నడుస్తున్నాది. ఇద్దరికీ చెరొక్క ఐదు వందలూ ఊడేయి. వీరేసుకి సహాయం చేస్తామన్న మునసబూ తదితరులూ కోర్టుకెక్కేవరకూ ధైర్యంచెప్పి, తర్వాత తప్పుకుని తిరుగుతున్నారు. మునసబు మాత్రం వీరేసు తరఫున వెళ్లినప్పుడల్లా సినీమాలూ, కాఫీ హోటళ్లు అన్నీ వీరేసుకొత్తిన రుద్దుతున్నాడు. అప్పటికి తెలిసింది అసలు భోగట్టా వీరేసుకు అప్పటినుంచీ రాజీపడ డానికి దారులు వెతుకుతున్నాడు.

ఆరోజు వాయిదా. వీరేసు ప్లీడరుగారింటికి వేగం చేరుకుని పిలిచేడు. పైనుండి, 'ఎవరువారు' అన్న గుమస్తా ప్రశ్నకు 'చిత్తం. నేనండి' అన్నాడు వీరేసు.

"నేనే నంటే' పేరూ ఊరూ లేదూ" కోపంగా అన్నాడు గుమస్తా.

"చిత్తం. వీరేసునండి" అంటూ లోపలికి బితుకుగా వెళ్లేడు.

"నువ్వు రాజీ పడటానికి తిరుగుతున్నావట" ప్రశ్నించేడు.

"మీా తోడు. నాకు తెలీదుబాబూ" అన్నాడు వీరేసు పల్లెభోరణిలో.

"మరి నాతో చెప్పటానికేమిటోయ్? నేను చస్తే నీకేం ఒరుగుతుంది?" గుమస్తా కోపం ప్రదర్శించేడు.

వీరేసు వినయంగా "కామాందులు కటాచ్చించండి' మీా మీాదా నాకేం కోపం?" అన్నాడు.

గుమస్తా ధోరణిమార్చి 'నీ ప్రతికక్షులు నీ మీాద అద్దుపిటిషను పెట్టేరోయ్?' అన్నాడు.

"బాబూ అద్దుపిటీషనా? నేనా మాట విన లేదు?"

'నువ్వు రాజీపడవన్నీ కాదంటూ అద్దుగా పిటీషను పెట్టేరు'

"పిటీషను నే నెలాగ రాస్తానుబాబూ. నేను ఏలుముద్ర వాడిని?" అనుమానంగా ప్రశ్నించేడు వీరేసు.

"నీకు బోధపడదు. బోధ పర్చాలంటే మా తల పడిపోతుంది"

"కామాందులు కటాచ్చించండి."

"నీ మీాద వారంట్లు వచ్చేయి. దానికి 50 రూ॥ కర్చయింది."

"వారంట్లే! నామీా దెందుకుబాబూ"

"నీ కా సెక్షనులు చెప్తేమాత్రం తెలుస్తాయా? పాతబాకీ 150 రూ. యిదో 50. మొత్తం రెండు వందలు. తెచ్చేవా డబ్బు?"

"ఎంత సచ్చినా పెగిలింది కాదు బాబయ్యా!"

"అయితే రాజీ పడిపోతావా? యింత డబ్బు తగలెట్టుకుని ఏంలాభం? కొంపా గోడో తాకట్టు పెట్టి తేవాలిగాని" అన్నాడు గుమస్తా.

"చిత్తం. తమకు తెల్దా? కొంపా గోడూ ఉంటేఅయిపోయేయిభూమి చెక్క తనఖాలో వుంది. గిన్నెముంతా అమ్మి గతనెల పీజు కట్టేను. యీ యేల కోడిపెట్ట నొట్టుకుని ఊరంతా తిరిగేను. ఎక్కడా దొరకలేదు. పోనీ పెట్టనిదుకోండి"

గుమస్తా నిప్పులు చెరుగుతూ "ఏమిటా పేలాపన ప్లీడరుగారు కోళ్లని తింటారుటోయ్" అన్నాడుగుమాస్తా. "కామాందులుకటాచ్చించండి. కోడి కాకపోతే గొర్రెపిల్లున్నాది."

గుమాస్తా రెచ్చిపోయి ఏమిటా వాగుడు? కామాందు లేమిటోయ్ నీ మొఖం. కామాంధులు, కామాంధులు అంటావు. ఫో! ఫో! గవదింటల్కి కోర్టుకి రా అని తగిలేసేడు.

* * *

మళ్ళీ భోగి రేపనగా వాయిదాపడింది వీరేసు దిగులుగా యింటికి వెళ్ళేడు. పరిస్థితులు విషమంగా ఉన్నాయి. తిన్నగా వెళ్ళి కుర్చీలో చుట కాలుస్తూ కూర్చున్న పేరయ్యగారి కాళ్లమీాద పడ్డాడు.

కొందరి ప్రోత్సాహంవలన తను కేసు పెట్టేననిన్నీ, ఎలాగైనా తనను రక్షించమనిన్నీ, యిల్లు వాకిలీ పోగానే బుద్ధి వచ్చిందనిన్నీ, తనతప్పు తెలుసుకున్నాననిన్నీ రాజీకి వప్పుకోమనిన్నీ వాపోయేడు. ఎవరి ప్రోత్సాహమో వీడి నింతవరకూ తెచ్చిందని ముందే తెలుసుకున్న పేరయ్య వాడి నోదార్చి, మరేం బాధలేదులే ఆనాటికి రాజీ కాగితం పంపిద్దాం అన్నారు.

వీరేసు సంతోషంగా యింటికి వెళ్లేడు. రాజీపత్రం పంపించేరు కోర్టుకి. పేరయ్య అల్లుడూ కూతురూ వచ్చేరు. యిల్లు ఎప్పటిలాగా కళకళలాడింది.

ఊరిలో పెద్దలిదంతావిని "జేనికిదంతా" అన్నారు. ★

ఓం తత్ సత్   శ్రీ టి. కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిని భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి.

మేహరోగ నివారణ నూనె, లేహ్యం.

నల్లమేహ, ఎర్రమేహ, పొడలు మేహరణములు, తిమ్మిర్లు, మతిమాంద్యము, కుష్టములు, పిత్తకారికము, సూతకవ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్ల చేతులుమంట, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధంమొదలైనఅన్నివిధముల దుర్నీక్ష్య వ్యాధులను పోగొట్టును. 40 రోజులు (1 మండలము) నూనె, లేహ్యం రు. 6/- తపాల్ ఖర్చులువేరు.

వివరములకు కేట్లాగులో చూడవచ్చును

శ్రీ టి.కృష్ణమూర్తి ఆచారి & సన్సు, 5/22, మేల్ మాయిల్ పోస్టు, (N A Dt)